


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 17.12.2025 | సంపుటి : 2 | సంచిక :312 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Wednesday | 17.12.2025 | volume : 2 | Issue : 312 | Pages : 8 | Cost : 2/- |



03

## గాంధీ అన్నా.. పేదలన్నా మోడీకి నచ్చదు

నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ

ఉద్యోగాలు ఇవ్వకుండా.. ఉపాధి కూడా ఎత్తేస్తారా

కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్

పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి



03

## జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

ఎంఐఎం-బీజేపీ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం

కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన

# విద్యారంగం సమగ్రాభివృద్ధికి ₹30వేల కోట్లు

విద్యాభివృద్ధి రుణాలకు మినహాయింపు ఇవ్వండి

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

విద్యపై చేస్తున్న వ్యయాన్ని అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని వినతి

ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి

రేవంత్ విద్యారంగంపై పెడుతున్న శ్రద్ధకు కేంద్ర మంత్రి ప్రశంసలు

రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రిని కోరిన సీఎం



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సీఎం సమావేశమయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐఐఎం కోసం 200 ఎకరాల భూమిని గుర్తించినట్లు -మిగతా 2 లో..



# నేడే చివరి విడుత

పంచాయతీ సమరానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

ఉదయం 7 నుంచి 1 గంట వరకు పోలింగ్

మధ్యాహ్నం కౌటింగ్.. వెంటనే ఫలితాల ప్రకటన

నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.

హైదరాబాద్,డిసెంబర్ 16 : 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో -మిగతా 2 లో..



## గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది

దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

కామారెడ్డి జిల్లా బాధితులకు కేటీఆర్ పరామర్శ

గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు.

హైదరాబాద్, డిసెంబర్ 16 : నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి -మిగతా 2 లో..

## పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి

కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి

సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి



కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు.

ఖమ్మం, డిసెంబర్ 16 : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు -మిగతా 2 లో..



# నరేగా రద్దు..

పార్లమెంటు ముందుకు కొత్త చట్టం

వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్

బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్

బిల్లుపై భగ్గుమన్న విపక్ష సభ్యులు.పోడియం వద్ద నిరసన

ప్రభుత్వ తీరును ఏకి పారేసిన కాంగ్రెస్ ఎంపి ప్రియాంక

గాంధీ పేరు మార్పంపై మండిపడ్డ శశిథరూర్

ప్రభుత్వ తీరుకు నిరసనగా విపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్లమెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని -మిగతా 2 లో..

## మంత్రుల తొలగింపు వార్తలు అబద్ధం

మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

చేరికలే తప్ప తొలగింపు ఉండదన్న పిసిసి చీఫ్



న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : తెలంగాణలో మంత్రిమండలి విస్తరణపై చాలా రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడే అవకాశం ఉంది. జనవరిలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రిమండలిలో మరో ఇద్దరు మంత్రులను తీసుకోవడానికి వీలుంది, అంటే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం -మిగతా 2 లో..

## ఇంకా కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు

- నిర్ణీత గడువు లేకపోవడంతోనే సమస్యలు
- రాజకీయ పార్టీల విన్యాసాలకు చెక్ పడాల్సిందే



తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు.

## జనవరి 3 నుంచి టెట్




హైదరాబాద్, డిసెంబర్ 16 :తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి -2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 9 -మిగతా 2 లో..



# నరేగా రద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుత చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో ఒకటో, రెండో కొత్త విషయాలు చేర్చారు. పని దినాలను పెంచారు. అంతేగానీ.. వేతనాన్ని పెంచారా అని ప్రియాంక ప్రశ్నించారు. గతంలో గ్రామ పంచాయతీలు ఈ పథకం కింద పని చేయించేవి. ఇప్పుడు కొత్త బిల్లుతో పంచాయతీలకు ఆ హక్కును దూరం చేస్తున్నారు. ఇక, ఈ బిల్లుతో ఉపాధి హామీ పథకంపై కేంద్రం నియంత్రణను పెంచి, నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి ఇష్టానుసారం గానో బిల్లులను ఆమోదించు కుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక అన్నారు. ప్రియాంక మాట్లాడుతుండగా.. ట్రెజరీ బెంచ్‌లో కొందరు 'ఫ్యామిలీ' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఆమె స్పందిస్తూ.. మహాత్మా గాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబసభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోందని కౌంటర్ ఇచ్చారు. అనంతరం టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ రాముడి పేరుతో కేంద్రం దోపిడీకి పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తిప్పికొట్టారు. మహాత్మాగాంధీ అంటే తమకు ఎంతో గౌరవమని, ఆయన సిద్ధాంతాలను తమ ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాల కంటే మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందని తెలిపారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లుపై లోక్‌సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. అనంతరం గాంధీజీ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగించడం అనైతికమని అన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కూడా థరూర్ ఈ పేరు మార్పుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంజీనరేగా పేరు మార్చి.. కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకురావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరం. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటివి. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని థరూర్ అన్నారు. శశిథరూర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ తో విభేదిస్తూ మోదీ ప్రభుత్వంపై బహిరంగంగానే ప్రశంసలు కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో సొంత పార్టీ నేతల ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా బిల్లు విషయంలో కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# విద్యాభివృద్ధి రుణాలకు మినహాయింపు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సీఎం సమావేశమయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సీఎం సమావేశమయ్యారు. హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐఐఎం కోసం 200 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణకు 9 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మంజూరు చేయాలని కోరారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : తెలంగాణ విద్యారంగ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా నిలవాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యారంగం సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.30 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ నిధుల సమీకరణకు తాము ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్‌పీసీ)ను ఏర్పాటు చేయనున్నామని, దాని ద్వారా సేకరించే రుణాలకు ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు. నిర్మలా సీతారామన్‌తో పార్లమెంట్ ఆవరణలోని ఆమె చాంబర్‌లో రేవంత్‌రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 105 శాసనసభ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ప్రాధాన్యతను రేవంత్ వివరించారు. '5 నుంచి 12 తరగతుల వరకు ఉండే ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 2,560 మంది విద్యార్థులు ఉంటారు. మొత్తం 105 పాఠశాలల్లో 2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా నాణ్యమైన విద్యాబోధన లభిస్తుంది. ఇంటిగ్రేటెడ్ స్కూళు సమీప ప్రభుత్వ పాఠశాలలకు విద్యాహబ్‌లుగా ఉండటంతో పరోక్షంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. అత్యాధునిక వసతులు, లేబొరేటరీలు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుంది. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు మరో రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నాం'




అని రేవంత్ కేంద్రమంత్రికి వివరించారు. విద్యారంగంపై తమ ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధికి చేస్తున్న పెట్టుబడిగా భావించాలని విజ్ఞప్తి చేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, విద్యారంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపుతున్న చొరవను నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మోడల్ బాగుందన్న కేంద్ర మంత్రి.. ఎస్‌పీసీకి సంబంధించిన వివరాలను అందజేయాలని సూచించారు.

### ఐఐఎం మంజూరు చేయండి

తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విద్యాసంస్థను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్ ఆవరణలోని ఆయన చాంబర్‌లో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ లోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. 'ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించాం. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉంది. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేస్తే.. అవసరమైన వసతుల కల్పనకు మేం సిద్ధంగా ఉన్నాం. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీతోపాటు అనుకూల వాతావరణం ఉంది'అని ధర్మేంద్ర ప్రధాన్‌కు వివరించారు. పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని రేవంత్ కోరారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలుబీ హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలు, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం చెప్పారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### సోనియాతో భేటీ

ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఇటీవల ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందజేశారు. ప్రజాపాలనలో రెండేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సోనియా ఆకాంక్షించారు.



# గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

# జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రతి రోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. సెషన్-ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. సెషన్-ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

# దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజుల పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్‌ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్‌ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా



పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# నేడు మూడో విడత పంచాయతీ సమరం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.



# మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

(మొదటిపేజీ తరువాయి)

కేబినెట్‌లో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురిని తొలగిస్తారనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే, ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను మహేష్ గౌడ్ తోసిపుచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. దీనిపై మహేష్ గౌడ్ స్పందిస్తూ, ఆ ఇద్దరు మంత్రులు కేబినెట్‌లో కొనసాగుతారని స్పష్టత ఇచ్చారు. కేబినెట్‌లో తీసివేతలు ఉండవని, కేవలం చేరికలే ఉంటాయని ఆయన అన్న మాటలు కొందరికి ఊరట కలిగించాయి. కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించిన తర్వాతే ఆయన ఈ ప్రకటన చేశారా లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చలు జరిగాయా అనే చర్చ రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. కొంతమంది మంత్రులపై వివిధ రకాల ఆరోపణలు ఉన్నాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, వారిని తొలగించే అవకాశం లేదని, అయితే శాఖల మార్పు మాత్రం ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శాఖల మార్పులు చేసే విషయంలో కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుంది, అయితే ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కూడా కొంత స్వేచ్ఛను ఇచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనేది ప్రధానంగా చర్చనీయాంశమైంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటారా లేదంటే కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జనవరిలో జరగబోయే ఈ విస్తరణతో కేబినెట్ పూర్తి స్థాయిలో కొలువుదీరే అవకాశం ఉంది.

# నరేగా పేరు మార్పుపై 17న కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పునకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు హక్కుల ఆధారిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నా యని, దానిని కేంద్రం నుండి నియంత్రించే దాతృత్వ సంస్థతో భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. గాంధీజీ వారసత్వంపైన, కార్మికులు, వారి హక్కులైనా బిజెపి కుట్రపూరితంగా దాడి చేస్తోంది. మహాత్మాగాంధీ పేరును, ఆయన విలువలను తుడిచేయడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న జిల్లా ప్రధాన కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటాలతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేసింది.

# ఇంటర్ పరీక్షలో స్వల్ప మార్పు

## మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీ ఎన్నికలు

- 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయం. మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# గాంధీ అన్నా.. పేదలన్నా ప్రధాని మోడీకి నచ్చదు

- నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ
- ఉద్యోగాలు ఇవ్వకుండా.. ఉపాధి కూడా ఎత్తేస్తారా
- కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్
- పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాల కు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది.



## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

### పట్టుబడ్డ వారిలో కీలక నేత చౌక్కారావు?

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చౌక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

### తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి

**భద్రాచలం, డిసెంబర్ 16 :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోను ఎండీ నాగిరెడ్డి సందర్శించారు. మొక్కలు నాటిన తరువాత బస్సులను పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజూ 10 వేల బస్సుల్లో 60 లక్షల మందిని తరలిస్తున్నామని, వీరిలో దాదాపు 45 లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 250 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు రూ.8,500 కోట్లు ఆదా అయ్యిందని అన్నారు. రెండేళ్లలో 2,500 కొత్త బస్సులు కొనుగోలు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 800కు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని తెలిపారు. మూడేళ్లలో హైదరాబాద్ వ్యాప్తంగా.. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తామని నాగిరెడ్డి తెలిపారు.

## ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

- గాంధీ పేరును తొలగించాలన్న కుట్ర
- దీనిపై దేశవ్యాప్త ఆందోళనలకు దిగుతాం
- కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ – జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ – బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. పథకం పేరుతో పాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100శాతం నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఐడీపీఎల్ భూములపై ప్రభుత్వం విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** హైదరాబాద్ నగరంలోని ఐడీపీఎల్ భూములపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. కూకట్‌పల్లిలోని సర్వే నంబర్ 376లో రూ.4 వేల కోట్ల విలువైన భూములపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. భూ కబ్జాలపై ఇటీవల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. కవిత భర్త అనిల్‌పై మాధవరం కృష్ణారావు భూకబ్జా ఆరోపణలు చేశారు. ఈ వివాదం సంచలనంగా మారిన నేపథ్యంలోనే ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

## సింగరేణి సిఎండిగా కృష్ణ భాస్కర్

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ము–ంగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్ ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీ–ర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

## బిఎల్‌వో నిర్లక్ష్యంతో ఓట్లు కోల్పోయాం

### నార్నూర్ గ్రామస్థుల ఆందోళన

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు ఓటర్ జాబితా లో తమ పేర్లు లేకుండా చేసిన బూత్ లెవల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఖైరదట్వా గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వోపై చర్యలు తీసుకోకపోతే సర్పంచ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు గ్రామంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద గ్రామస్థులు డిమాండ్ చేశారు. బీఎల్‌వో విద్వాన్ నిర్లక్ష్యంతో ఓటర్ జాబితాలో 75 మంది ఓటు హక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 70 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నా నేటికి జాబితాలో చోటు దక్కలేదని వాపోయారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించిన ఐదుగురి పేర్లు సర్పంచ్ ఎన్నికల జాబితాలో లేకపోవడం శోచనీయమన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసేందుకు కొందరి వద్ద బీఎల్‌వో రూ. వంద తీసుకొన్నట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి బీఎల్‌వోపై తక్షణమే చర్యలతో పాటు విధుల నుంచి తొలగిస్తేనే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేయిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వచ్చే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడవి భగ్ వంత్ రావ్, మరప జాకు, తోడసం మోతిరం, పేందూర్ రాము, మాడవి జయవంత్ రావు, యూత్ అధ్యక్షుడు కుమ్ర చతుర్షావ్ తదితరులున్నారు.

## నిజామాబాద్ జిల్లాలో కాల్పుల కలకలం

### లారీలో వచ్చిన దుండగుల కాల్పులు

#### మరో లారీ డ్రైవర్ మృతి

**నిజామాబాద్, డిసెంబర్ 16 :** నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలంలోని దేవీతండా వద్ద కాల్పులు కలకలం రేపాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. మహమ్మద్ సల్మాన్ (48) అనే వ్యక్తి తన లారీని 44వ జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంక్‌లో నిలిపి ఉంచారు. మరో లారీలో వచ్చిన ముగ్గురు దుండగులు.. నిలిపి ఉంచిన లారీలో ఉన్న సల్మాన్‌ను తుపాకీతో కాల్చి పరారయ్యారు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఇందల్‌వాయిలోని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాల్పులు జరిపిన దుండగులు తాము వచ్చిన లారీలోనే చంద్రాయన్‌పల్లి వరకు వెళ్లి అక్కడ దాబాలో లారీని వదిలేసి అడవిలోకి పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఎస్సై సందీప్, పోలీసు సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

- ఎంఐఎం-బీజేపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం
- గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు
- కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన



**హైదరాబాద్, డిసెంబర్ 16 :** జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై చర్చ కొనసాగింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చల సమయంలో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దారుస్సలంలో వార్డుల విభజన జరిగిందంటూ బీజేపీ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ కార్పొరేటర్లు గెజిటెడ్ పత్రాలను చింపి సభలో విసిరివేసి, మేయర్ పోడియం వైపు దూసుకెళ్లారు. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గందరగోళం మధ్య పునర్విభజనపై కార్పొరేటర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సభ వాయిదా అనంతరం బీజేపీ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్ ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేపట్టిందని, జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. డివిజన్ చోరీ జరిగిందంటూ ఆందోళన నిర్వహించారు. జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పులతడకగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన గెజిట్ పత్రాలను చించేశారు. అంతకుముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

## అటవీ భూములను ఆక్రమించిన కొండగట్టు

- దేవాదాయ శాఖకు అటవీశాఖ నోటీసులు
- చర్చనీయాంశంగా మారిన వ్యవహారం




**జగిత్యాల, డిసెంబర్ 16 :** జగిత్యాల జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రస్తుతం అటవీ శాఖ, దేవాదాయ శాఖ మధ్య కీలక వివాదానికి కేంద్రంగా మారింది. అటవీ శాఖ అధికారులు ఆలయ నిర్వహణ కమిటీకి నేరుగా షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో, భక్తులలో మరియు స్థానికులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అటవీ శాఖ అధికారులు జారీ చేసిన నోటీసులలో, ఆలయ నిర్వహణ కమిటీ 684 బ్లాక్ అటవీశాఖ పరిధిలోని దాదాపు 6 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించారని స్పష్టంగా ఆరోపించారు. ఈ ఆక్రమణ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని, ఇది అటవీ సంరక్షణ చట్టాలను ఉల్లంఘించడమేనని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఈ ఆరు ఎకరాల విస్తీర్ణంలోనే అన్నదాన సత్రం, వాటర్ ఎ÷–లాంట్, వాహన పూజ షెడ్, ఎగ్జిక్యూటివ్ బిల్డింగ్, సాగర్ గెస్ట్ హౌస్, పబ్లిక్ టాయిలెట్స్ వంటి ఆలయానికి సంబంధించిన ముఖ్యమైన కట్టడాలు ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో అటవీ శాఖ ఫారెస్ట్ కన్సర్వేషన్ యాక్ట్ కింద నోటీసులు జారీ చేసింది. అటవీ భూమిలో నాన్–ఫారెస్ట్ పనులు చేపట్టడానికి కన్సర్వేషన్ యాక్ట్ 2ం ప్రకారం కేంద్ర అటవీ శాఖ అనుమతులు తప్పనిసరి అని నోటీసులో స్పష్టంగా పేర్కొనబడింది. అంతేకాకుండా, ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ కన్సర్వేషన్ యాక్ట్‌లోని 3ం మరియు 3ః సెక్షన్ల కింద ఈ నోటీసులు ఇవ్వబడ్డాయి. ఈ నోటీసులకు తగిన వివరణ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ ఆలయ అధికారులను హెచ్చరించింది. అయితే, ఇంతటి కీలకమైన అంశంపై ఎండోమెంట్, అటవీ శాఖ అధికారులు ఇద్దరూ మౌనం వహించడం, ఈ నోటీసుల గోప్యతపై పలు సందేహాలను మరియు అనుమానాలను పెంచుతోంది. శతాబ్దాల నాటి పురాతన ఆలయాన్ని ఇలా టా÷–గ్గ్÷ట్ చేయడంపై భక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టు అంజన్న సన్నిధిపై జరిగిన ఈ చర్యను భక్తులు విశ్వాసాలపై దాడిగా అభివర్ణిస్తూ మండిపడుతున్నారు. దేవాదాయ శాఖ వర్సెస్ అటవీ శాఖ మధ్య నెలకొన్న ఈ వివాదం, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## కేంద్రం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోంది: మంత్రి పొన్నం



**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడంతోపాటు పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. తక్షణమే సంబంధిత బిల్లులను ఉపసంహరించుకోవాలని మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 'ఉపాధి హామీ చట్టంలో మీరు తెస్తున్న సంస్కరణలు గొప్పవైతే రాష్ట్ర ప్రభుత్వాలతో ఎందుకు చర్చించలేదు. పార్లమెంటులో హడావుడిగా బిల్లులు తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చింది. పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం ద్వారా ఆయన్ను అవమాన పరిచారు. గాడ్సే వారసులుగా ఇప్పటికే మీకున్న పేరును సార్థకం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందరో మేధావులతో చర్చించి ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. అలాంటి పథకానికి సంబంధించి చట్టంలో మార్పు, చేర్పులు చేస్తున్నప్పుడు రాష్ట్రాలతో చర్చించాలి. అవేమీ లేకుండానే నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదు' అని మంత్రి పేర్కొన్నారు.

# ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్?



**కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌళిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యవక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు.ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు.**

ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి.

ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్దంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.

# ఇంకా కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు

- నిర్ణీత గడువు లేకపోవడంతోనే సమస్యలు
- రాజకీయ పార్టీల విన్యాసాలకు చెక్ పడాల్సిందే



**హైదరాబాద్, డిసెంబర్ 16 :** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు. సుప్రీం ఇచ్చిన మూడు నెలల గడువు అయిపోయింది. స్పీకర్ మరికొంత సమయం కోరారు. ఇప్పుడు దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకుంటారా అన్న ఉత్కంఠ నెలకొంది. ఏదేని సభ్యుడు పార్టీ ఫిరాయించాడని భావిస్తే, ఆ సభ్యుడి మిగతా కాలానికి సభ్యత్వం రద్దుచేసే అధికారం రాజ్యాంగం స్పీకర్‌కు ప్రసాదించింది. పార్టీ ఫిరాయింపు అనర్హత పిటిషన్ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్న సమయంలో, సభ్యుడు స్వయంగా సభ్యత్వానికి రాజీనామా కూడా సమర్పించవచ్చు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆ సభ్యుడు తిరిగి జరుగబోయే ఉప ఎన్నికలో లేదా సాధారణ ఎన్నికల్లో తనకు నచ్చిన రాజకీయ పార్టీ సభ్యుడిగా పోటీ చేయవచ్చు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ మారిన సభ్యుడి సభ్యత్వ రద్దుకు మాత్రమే పరిమితమైంది. సభ్యత్వ రద్దు కాకుండా ఇతర చట్టపరమైన చర్యల గురించి ఎలాంటి ప్రస్తావన లేకుండటంతో పార్టీలు మారేవారు దానిని తమకనుకూలంగా మార్చుకుంటున్నారు. దీనికి భిన్నంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్లు, 8 నుంచి 10లో ప్రస్తావించిన నేరాలకు సంబంధించి శిక్షకు గురికాబడిన సభ్యుడు, 3 నుంచి 6 ఏండ్ల పాటు చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడు. అయితే, ఈ అనర్హతను రద్దుచేసే లేదా కాలవ్యవధిని తగ్గించే అధికారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఆ చట్టం కట్టబెట్టింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద స్పీకర్ ముందు దాఖలైన ఫిర్యాదుల్లో తీర్పు తమకు వ్యతిరేకంగా వస్తుందని భావించి నాటి ఏపీ శాసనసభలోని ఆరుగురు సభ్యులు ముందుగానే తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దానితో అప్పటి స్పీకర్ వారి రాజీనామాలను ఆమోదిస్తూ ఎటువంటి తీర్పు ప్రకటించకుండా ఫిర్యాదులను మూసివేశారు. రాజీనామాలు ఆమోదించినా, భారత రాజ్యాంగంలో తదుపరి తీసుకోవలసిన శిక్షా నిబంధనల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీంతో మరే విధమైన చర్యలు తీసుకోకుండా అనర్హత వేటు ఫిర్యాదులను మూసివేయవలసి వచ్చిందని స్పీకర్ ప్రకటించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలో ఏ విధంగానైతే కొన్నేండ్ల పాటు పోటీ చేయడానికి అనర్హత వేటు కల్పించబడిందో అదేవిధంగా లక్షల ఓటర్ల అభీష్టం మేరకు ఒక పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడి ఆ పార్టీకి రాజీనామా చేయ కుండా వేరొక రాజకీయ పార్టీలోకి ఫిరాయిస్తే ఆ సభ్యుడి సభ్యత్వం రద్దు చేయాలి. అంతేకాదు తిరిగి చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడిగా ప్రకటించే హక్కును స్పీకర్‌కు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలి. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదును స్పీకర్ పరిష్కరించే కాలవ్యవధి కూడా రాజ్యాంగ సవరణ ద్వారా గడువు విధించాలి. అప్పుడే ఈ ఫిరాయింపుదారుల కట్టడి చేసినట్టవుతుంది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. వారి వ్యవహారం గత ఏడాదిన్నరగా ఎటూ తేలడం లేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా కర్ర విరగకుండా..పాము చావకుండా అన్న రీతిలో సాగింది,. చట్ట సభలకు ఎన్నికైన వారు పార్టీలు మారే సందర్భంలో ఖచ్చితమైన నిబంధనలు ఉంటే తప్ప సభ్యుల్లో జవాబుదారీతనం పెరగదు. అధికారంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీ సభ్యులను ప్రలోభపరిచే అవకాశం రాదు. అలాగే ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి అధికార పక్ష పార్టీని అస్థిరపరచే కుట్రలకు అడ్డుకట్ట పడుతుంది. ఒకవేళ తాను ఎన్నుకోబడిన పార్టీ విధానాలు నచ్చకపోతే సభ్యుడు పార్టీకి రాజీనామా చేయాలి తప్ప పార్టీ మారడం ద్వారా ఓటర్ల తీర్పును కాలరాయరాదు. రాజకీయాల్లో సంస్కరణలు వస్తేనే ఇవన్నీ పరిష్కారం అవుతాయి. అందుకు రాజకీయ పార్టీలు సిద్దంగా లేవు. ప్రజలే ఈ డిమాండ్లను పార్టీల ముందుంచాలి. చర్చించడం ద్వారా చైతన్యం తేవాలి.

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

- ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :** తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటి వరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు ఊరట



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్‌ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్‌ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. ÷షనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యు) గత నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇడి అందించిన సమాచారం ఆధారంగా ఇఒడబ్ల్యు ఈ నివేదికను సమర్పించింది.

## కేసీఆర్ వచ్చినా.. కేటీఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

**తెలంగాణలో బిఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్న ఆది శ్రీనివాస్**



**హైదరాబాద్, డిసెంబర్ 16 :** కేసీఆర్ బయటకు వచ్చినా.. కేటీఆర్ పాదయత్ర చేసినా ఉపయోగ మేమిటని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వచ్చినా చేసేదేమీ లేదన్నారు. కేటీఆర్ పాదయత్ర చేసి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో చేయనిది సీఎం రేవంత్ రెడ్డి రెండేళ్లలో చేశారని.. పాదయాత్ర చేస్తే కేటీఆర్‌కు ఈ విషయం అర్థమవుతుందన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ నిప్పులు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫారం ఇచ్చినా కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారంటూ సందేహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తొలిసారి 171 ఓట్ల మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారని.. కానీ తాను మొదటి సారి 14,561 ఓట్లతో విజయం సాధించానని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. తండ్రి చాటు బిడ్డగా కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను కష్టపడి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అంతే కేసీఆర్ మనవడు అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారని.. కానీ రేవంత్ మనవడు ప్రయివేట్ కార్యక్రమానికి వచ్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. మూడు దశల్లో జరుగుతున్నాయి. రేపటితో అంటే డిసెంబర్ 17వ తేదీ మూడో దశతో ఈ ఎన్నికల పక్రియ ముగియనుంది. అంతే రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని స్థానాలను గెలుచుకుంది. ఈ ఫలితాలు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నాయని కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. రోవైపు డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలని హామీలు, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్ అంశం, తెలంగాణలో ప్రాజెక్ట్ అంశాలను కేసీఆర్ ప్రస్తావించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేటీఆర్ చేపట్టే ఈ యాత్ర వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరదంటూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శిస్తున్న విషయం విదితమే.



## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 2కి వాయిదా

**వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు**

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొనన్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాం గ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

## శ్రీవారి ఆలయంలో నేటి నుంచి తిరుప్పావై సేవ

**తిరుమల, డిసెంబర్ 16 :** ధనుర్మాసం సందర్భంగా తిరుమల శ్రీవారి అలయంలో సుప్రభాత సేవ బదులు తిరుప్పావై పాశురాలను ప్రవచిస్తారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నుంచి నెల రోజుల పాటు సుప్రభాత సేవ రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించారు. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం మధ్యాహ్నం 1:23 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. బుధవారం నుంచి తిరుప్పావై పాశురాలతో శ్రీవారికి మేలుకొలుపు జరుపుతున్నట్లు వివరించారు. ధనుర్మాసం సందర్భంగా మూల విరాట్టుకు బిల్వపత్రాలతో సహస్ర నామార్చన జరిపిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. శ్రీవల్లి పుత్తూరు చిలుకలతో రోజూ స్వామి వారికి అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీవారికి విశేష నైవేద్యాలుగా బెల్లం దోశ, శొండెలు, సీరా, పొంగల్ వంటి ప్రత్యేక ప్రసాదాలు నివేదన చేస్తున్నట్లు వివరించారు. భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంతసేవ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ విప్పు బిర్లా ఐలయ్య సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### కోసన లక్ష్మమ్మ. కిష్టయ్య



**ఆత్మకూర్( ఎం) రాజ ముద్రన్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం). మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ కత్తెర గుర్తు అభ్యర్థి కోసన లక్ష్మమ్మ కిష్టయ్య నాలుగో సారి కూడా అఖండ విజయం సాధించారు లక్ష్మమ్మ కిష్టయ్య. మాట్లాడుతూ నాలుగవసారి కూడా నన్ను గుర్తించి గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించి నందుకు తిమ్మాపురం గ్రామ ప్రజలకు నా శిరస్సు వంచి పాదాభివందనం చేస్తు న్నాను నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య సహకారంతో నేను గడపగడప తిరుగుతూ ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు ఇప్పిస్తాను గ్రామంలో సిసి రోడ్ల సమస్య డ్రైనేజ్ సమస్య వీధిలైట్లు దేవాలయాలు రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులు ఇప్పిస్తాను పింఛన్లు లేనివారికి పింఛన్లు ఇప్పిస్తాను గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా అనుకోని ముందుండి పని చేస్తాను ఈ కార్యక్రమంలో కోసన అంజయ్య బొంత మల్లయ్య పద్మ నరసింహ చారి భాగ్యమ్మ అండమ్మ సరిత ధనమ్మ పాల్గొన్నారు.

## వేములకొండ స్థానిక ఎన్నికల్లో వేల్పుల వెంకటేష్ విజయ తాండవం



**వలిగొండ, రాజ ముద్రన్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. మండలం వేములకొండ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వేల్పుల వెంకటేష్ అఖండ విజయం సాధించారు. ఆయన మాట్లాడుతూ వేములకొండ గ్రామ ప్రజలు నన్ను గుర్తించి గ్రామానికి సేవ చేసే అదృష్టం కల్పించినందుకు వేములకొండ గ్రామ ప్రజలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.సహకారంతో నేను మార్కెట్ యార్డు హాస్పటల్ స్కూల్ ప్రహరి గోడ సిసి కెమెరాలు ఇల్లు లేని ప్రతి పేద వారికి ఇల్లు ఇప్పిస్తాను గ్రామంలో సిసి రోడ్ల సమస్య డ్రైనేజ్ సమస్య వీధిలైట్లు రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులు ఇప్పిస్తాను పింఛన్లు లేనివారికి పింఛన్లు ఇప్పిస్తాను గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను నా సమస్యగా అనుకోని ముందుండి పని చేస్తాను ఈ కార్యక్రమంలో కాడిగళ్ల రవి పులిపలుపుల రాములు ఎస్కె రసూల్ కేశిరెడ్డి నిరంజని రెడ్డి ఇంజమూరి శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు .



## వెంకటపురం సర్పంచ్‌గా విజయం సాధించిన కర్నకంటి కమలమ్మ యాదయ్య

**వలిగొండ. రాజముద్ర న్యూస్ :** యాదా ద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కర్నకంటి కమలమ్మ యాదయ్య సిపిఎం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గెలుపొందారు అనంతరం సర్పంచిగా గెలుపొందిన కర్ణకంటి కమలమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా విజయానికి సహక రించిన నాయకులు కార్యకర్తలకు గ్రామ ప్రజలు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,నాపై నమ్మకంతో గెలిపించినందుకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి గ్రామ ప్రజలు నాయకుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని నాశక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆమె గ్రామ ప్రజలకు తెలిపారు గ్రామ ఉపసర్పంచిగా పోలబోయిన మమత లింగస్వామిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్త నరసింహ,జట్టి నరేష్,కోసన మచ్చగిరి, జాల ఉశయ్య జక్కల మచ్చగిరి, దామోదర్ రెడ్డి, కర్నకంటి అయిలయ్య,యాదయ్య పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఉపాధి హామీ పేరు మార్పు సరైంది కాదు

- జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్
- కేంద్రం నూతన బిల్లును వెంటనే ఉపసంహరించాలి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు విధానాన్ని మార్చేలా తీసుకొచ్చిన బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఖమ్మం జిల్లా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకి ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో యుపీఏ 1 కి చైర్ పర్సన్ గా వ్యవహరించిన సోనియాగాంధీ నేతృత్వంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు రూపకల్పన చేశారని గుర్తు చేశారు. కేంద్రం ప్రవేశ పెట్టిన ఈ బిల్లు ద్వారా ఈ పథకాన్ని చంపే కుట్రకు కేంద్రం తెరతీసిందని ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మ అమలు విధానాన్ని మార్చేలా వ్యవహరిస్తోందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం పేరును వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అజీవిక మిషన్ గ్రామీణ గా మారుస్తూ లోకసభ లో ప్రవేశపెట్టిన బిల్లును తప్పుబట్టారు. వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకం అమలు చేయడానికి బదులు కేంద్రం తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40 శాతం భారాన్ని రాష్టాలపై మోపడం అన్యాయమన్నారు. ఉపాధిహామీ పథకాన్ని పూర్తి నిధులతో బాధ్యతాయుతంగా కేంద్రమే అమలు చేయాలని తెలిపారు.



## జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్ష సమావేశం

### వికారాబాద్ జిల్లా డిఎంహెచ్ఓ స్వర్ణకుమారి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. సోమవారం కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో ప్రముఖంగా ప్రస్తావించి ప్రాముఖ్యత నిచ్చిన వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ సేవలు తప్పని సరిగా అందించడమే కాకుండా వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలు జరిగే విధంగా అవగాహన కల్పించాలని, సిజేరియన్ ప్రసవాలు అధికంగా చేస్తున్న ఆసుపత్రులలో అందుకు గల కారణాలను ఆడిట్ చేయాలని సూచించారు. జిల్లాలో చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడం లేదని ఇకనుండి ఎలాంటి అలసత్వం వహించకుండా వెంటనే నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అన్ని రకాల సేవలు, వాటి నమోదును పర్యవేక్షించాలని సూచించారు. 2027 నాటికి కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా డిసెంబర్ 18 నుంచి 31 వరకు కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని, జిల్లా పరిధిలోని 734 మంది ఆశా కార్యకర్తలు వారి పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి కుష్టివ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడం కోసం సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పద్మ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## దంతాల లక్ష్మినారాయణ సేవలు చిరస్మరణీయం



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** మున్నూరుకాపు జిల్లా నాయకుడు సంఘజీవి సమాజ సేవలో తన ఉనికిని ప్రస్ఫుటంగా తెలిపిన మహానుభావుడు దంతాల లక్ష్మీ నారాయణ అని పలువురు నేతలు కొనియాడారు.. లక్ష్మి నారాయణ ప్రథమ సంవత్సరీకం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ సేవలను కొనియాడారు ఆయన మంచితనాన్ని ప్రశంసించారు తన పర భేదం లేకుండా అందరికీ తల్లో నాలుకలా వ్యవహరించే మహనీయుడు అని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ పోలీస్ ఆఫీసర్ నూకల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు గాలి శ్రీను, రాజకమల్ లక్ష్మయ్య,వెంకన్న,అయూబ్ ఖాన్ చీకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## పెన్‌పహాడ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** పాస్టర్ విజయ లక్ష్మి ఆంథోనీ ఆధ్వర్యంలో వారి చర్చి నందు ఘనంగా సెమీ క్రిస్మస్ నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టినారు అనంతరం. రెంటాల ఆంథోని 3 వ జ్ఞాపకార్థం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్,సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు పాల్గొని క్రీస్తు పుట్టిక గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,జిల్లా క్రైస్తవ నాయకులు రెవ. రాజు ఉటుకూరి, పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ యం రూబెన్,

## చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### జిల్లా ఎస్పీ కే నరసింహ



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో కోల్డ్ వేవ్స్ ఉంటాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించిందని దీని కారణంగా జిల్లా వ్యాప్తంగా తీవ్ర చలి,పొగమంచు ఏర్పడే అవకాశం ఉన్నది కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపారు. జిల్లాల్లో దట్టమైన పొగమంచు,కోల్డ్ వేవ్ దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయపు సమయాల్లో హైవేలపై ప్రయాణించే వారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. తెల్లవారుజామున ప్రయాణాలు చేయడం వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. వాహనాలు మంచి లైటింగ్ కడిషన్ ఉండాలని అన్నారు, ఇండికేటర్స్ ఉపయోగించాలి, రోడ్డుపై ఒక వరసలో వెళ్ళాలి అని కోరారు. తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు,కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి,పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు,ఇండికేటర్ ను వెయ్యాలి,వాహనాల మధ్యలో దూరం పాటించాలి, హారన్స్, వాహన శబ్దాలను గుర్తించాలి, ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి, రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

- భూ సేకరణ కోసం వేచి చూస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వం వెంటపడుతున్నాం
- రాగానే పనులు మొదలు పెడతాం
- ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన



**ఖమ్మం, డిసెంబర్, 16:** ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, కమాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే జీఎం కు గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు. ఖమ్మం - పందిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబి నిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.



## మోమిన్ కలాన్ గ్రామపంచాయతీ ఓట్ల లెక్కింపు రికౌంటింగ్ చేయాలి

### - షబానా బేగం

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామపంచాయతీ యందు రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు పై, పోలింగ్ సెంటర్ లో ఉన్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని మోమిన్ కలాన్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన షబానా బేగం మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల కౌంటింగ్ అనంతరం రికౌంటింగ్ చేయాలని ఎన్నికల అధికారులను కోరగా రి కౌంటింగ్ చేయడం జరగదని దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ఎలక్షన్ డ్యూటీ లో ఉన్న అధికారులు ఎన్నికల నియమ నిబంధనలను పాటించలేదని తెలిపారు. మోమిన్ కలాన్ గ్రామపంచాయతీ ఓట్ల లెక్కింపు రికౌంటింగ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



## శ్రీకాలభైరవ స్వామిని దర్శించుకున్న ఉప్పల్వాయి సర్పంచ్

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇసన్న పల్లిలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ని ఉప్పల్వాయి గ్రామ సర్పంచ్ కొన్కంటి శివరాని రాజేందర్, సొసైటీ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, ఉప్పల్వాయి నుండి కాలభైరవ స్వామి వరకు పాదయాత్ర చేస్తూ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా కాలభైరవ స్వామికి సింధూర పూజలు



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఈసనపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామికి మంగళవారం రోజున ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు, ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు పూజారులు నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం,అసిస్టెంట్ ఈవో లక్ష్మణ్, పంతులు శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ , భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహించిన వైద్యదికారి డా. సురేష్

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండల కేంద్రంలో గల కస్తూరిభ పాఠశాలలో 18 మంది పిల్లలకు హెల్త్ చెకప్ నిర్వహించండం జరిగింది, అం దులో జ్వరం, జలుబు వివిధ సమస్యలు ఉన్న 8 మంది విద్యార్థులకు అవస రమైన మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం వంట షెడ్ చెక్ చేయడం జరి గింది. కార్యక్రమంలో డా. సురేష్, కస్తూరిబా ప్రిన్సిపాల్ వనిత, ఏఎన్ఎం రజిత, జ్యోతి ప్రియ, రమాదేవి,అరుణ, వైద్య సిబ్బంది శ్రీహరి, దోమల శ్రీధర్ లు పాల్గొన్నారు.



## పేస్ 3 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** పేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం జిల్లాలోని పలు డీఆర్సీ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ముఖ్యంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు, తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా, ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

# బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

## బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :** బ్రెజిల్ బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండే డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ అఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది. దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక తుఫాన్ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.




# కెనడా పౌరసత్వ నిబంధనల్లో కీలక మార్పులు

**కెనడా :** పౌరసత్వానికి సంబంధించి కెనడా ప్రభుత్వం నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. కెనడా బయట జన్మించిన కెనడియన్ల పిల్లలకు అక్కడి పౌరసత్వం కల్పించేందుకు వీలు కల్పించింది. తల్లిదండ్రులు కచ్చితంగా మూడేళ్లు కెనడాలో ఉండాలన్న నిబంధన విధించింది. ఈ పౌరసత్వ చట్టంలో తీసుకొచ్చిన మార్పులు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వీటితో ఎంతో మంది లాస్ట్ కెనడియన్స్‌కు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ సంస్కరణతో అనేకమంది భారతీయ కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని తెలుస్తోంది. "2025 డిసెంబర్ 15వ తేదీకి ముందు జన్మించిన లేదా పాత నియమాల వల్ల పౌరసత్వం లభించని పౌరులు కెనడియన్లుగా గుర్తింపునకు నోచుకుంటారు. వీరు పౌరసత్వ రుజువు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు" అని ఇమిగ్రేషన్, రిఫ్యూజీ, సిటిజెన్‌షిప్ కెనడా వెల్లడించింది. డిసెంబర్ 15 తర్వాత జన్మించిన పిల్లల విషయానికొస్తే.. వారి తల్లిదండ్రులు కనీసం మూడు సంవత్సరాలు కెనడాలోనే ఉన్నట్లు నిరూపించుకోవాలని తెలిపింది. తాజా మార్పు వల్ల ఎంతోమంది పౌరులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. కెనడాలో 2009 నుంచి మొన్నటివరకు అమల్లో ఉన్న మొదటి తరం పరిమితి ప్రకారం.. కెనడా వెలుపల జన్మించిన లేదా దత్తత తీసుకున్న పిల్లల తల్లిదండ్రుల్లో కనీసం ఒకరైనా కెనడాలో పుట్టడమో, కన్నుమూయడమో జరిగి ఉండాలి. దీని కారణంగా చాలామంది పౌరసత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. 2023లో ఆంటారియో న్యాయస్థానం ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెప్పింది. దీనిపై ప్రభుత్వం కూడా అంగీకరించి అప్పీలుకు వెళ్లలేదు. అనంతరం బిల్ సీ-3 పేరుతో కెనడా పౌరసత్వ నిబంధనల్లో మార్పులు చేసింది.



# గ్రీన్ కార్డు ఇంటర్వ్యూ కోసం వెళ్లి.. అమెరికాలో భారత సంతతి మహిళ అరెస్టు..

**యూఎస్ :** అమెరికాలో భారత సంతతి మహిళ అరెస్టయ్యారు. గ్రీన్ కార్డు ఇంటర్వ్యూ కోసం వెళ్లిన ఆమెను ఇమిగ్రేషన్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. అసలేం జరిగిందంటే.. బబ్లెజిత్ (బబ్లీ) కౌర్ 1994 నుంచి అమెరికాలో చట్టబద్ధ హోదాలో నివసిస్తున్నారు. కౌర్ ముగ్గురు పిల్లల్లో ఇద్దరికి అమెరికా పౌరసత్వం ఉంది. మరో కుమార్తె జోతికి యూఎస్‌లో నివసించేందుకు లీగల్ స్టేటస్ ఉంది. డిసెంబరు 1న పెండింగ్‌లో ఉన్న గ్రీన్‌కార్డు దరఖాస్తుకు సంబంధించి బయోమెట్రిక్ స్కాన్ కోసం తమ తల్లి ఫెడరల్ ఏజెంట్ ఆఫీసుకి వెళ్లినట్టు జోతి తెలిపారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారన్నారు. అరెస్టు సమయంలో కౌర్ న్యాయవాదితో మాట్లాడిందని.. అయినా నిర్బంధించారని వాపోయారు. చాలా గంటల వరకు ఆమెను ఎక్కడికి తీసుకెళ్లారో సమాచారం లేదన్నారు. ఆ తర్వాత ఓ పెద్ద గదిలో ఇతర ఖైదీలతో పాటు ఉంచినట్లు తెలిసిందన్నారు. కౌర్‌ను చూసేందుకు ఆమె కుటుంబ సభ్యులను అధికారులు అనుమతించారు. 'ఇది ఒక పీడకలలా ఉంది. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఇది చాలా అమానవీయం' అని జోతి ఆవేదన వ్యక్తం చేసింది. పూచీకత్తుపై కౌర్‌ను విడుదల చేయించేందుకు యత్నిస్తున్నారు. ఈ క్రమంలో లాంగ్ బీచ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న డెమోక్రటిక్ కాంగ్రెస్ సభ్యుడు రాబర్ట్ గార్సియా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. కౌర్ కుటుంబంతో సంప్రదింపులు జరుపుతున్నామని, ఆమె విడుదలకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన కార్యాలయం తెలిపింది.

# భవనం పైనుంచి కుమార్తెను తోసేసిన తల్లి

**గౌతంనగర్:** హైదరాబాద్‌లోని మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. వసంతపురి కాలనీలో ఏడు సంవత్సరాల బాలికని ఆమె తల్లే.. మూడంతస్తుల బిల్డింగ్‌పై నుంచి కిందికి తోసేసింది. తీవ్ర గాయాలపాలైన బాలిక గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. సీఐ సత్యనారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం.. మృతురాలి తల్లిదండ్రులు గత 20 ఏళ్లుగా వసంతపురి కాలనీలో నివాసం ఉంటున్నారు. తండ్రి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తల్లి మానసిక సమస్యలతో బాధ పడుతోంది. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం బాలికను అపార్ట్‌మెంట్ నుంచి కిందకు నెట్టేయడంతో పక్కింట్లోని మెట్లపై పడింది. తీవ్ర గాయాలవడంతో స్థానికులు ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక ప్రాణాలు కోల్పోయింది. దీనిపై కేసు నమోదు చేసిన మల్కాజిగిరి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

## 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక

**న్యూయార్క్, డిసెంబర్ 16 :** అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగువకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటి వరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే



ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టా÷-గ్గ÷ట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# సూర్యఘర్ స్కీమ్..

## 7.71 లక్షల కుటుంబాలకు జీరో బిల్లు

**ఢిల్లీ:** గతేడాది ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్: ముఫ్త్ బిజిలీ యోజన పథకం సత్ఫలితాలను ఇస్తోంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 24.35 లక్షల కుటుంబాలు లబ్ధి పొందగా.. వారిలో 7.7 లక్షల కుటుంబాలకు జీరో బిల్లు వచ్చినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్ రాజ్యసభకు మంగళవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్రం 2024 ఫిబ్రవరిలో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. 2026-27 నాటికి మొత్తం కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడం దీని లక్ష్యం. 2025 డిసెంబర్ 9 వరకు 19.45 లక్షల రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు అయ్యాయని, దీనిద్వారా 24,35,196 కుటుంబాలు లబ్ధి పొందాయని మంత్రి వెల్లడించారు. ఇప్పటి వరకు 7,71,580 కుటుంబాలకు జీరో బిల్లు వచ్చిందని తెలిపారు. కేంద్ర సాయం కింద రూ.13,926.25 కోట్లు సాయం విడుదల చేసినట్లు వెల్లడించారు. 8,30,617 దరఖాస్తులకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో చేరడానికి గృహ వినియోగదారులంతా అర్హులే. ఒకసారి ప్యానళ్లను పెట్టుకుంటే 25 సంవత్సరాల వరకు గ్యారెంటీ ఉంటుంది. ఒక కిలోవాట్ ప్లాంటు పెడితే రూ.30 వేల సబ్సిడీ దక్కనుంది. రెండు కిలోవాట్లు అయితే రూ.60 వేలు, మూడు లేదా అంతకంటే



ఎక్కువైతే రూ.78 వేలు ఇస్తారు. ఉదాహరణకు మూడు కిలోవాట్ల యూనిట్‌ను పెట్టుకుంటే రూ.2.30 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇందులో రూ.78 వేలు రాయితీ కింద దక్కుతుంది. మిగిలిన సొమ్మును బ్యాంకుల నుంచి రుణంగా పొందొచ్చు. 10 సంవత్సరాల వరకు వాయిదాల రూపంలో కట్టుకోవచ్చు. ఒకవేళ మిగులు యూనిట్లు ఉంటే వాటిని విద్యుత్ శాఖకే అమ్మి, ఆ సొమ్ముతో చెల్లింపులు పూర్తిచేసుకోవచ్చు. ఈ పథకం మరిన్ని వివరాలు, రిజిస్ట్రేషన్ కోసం పీఎం సూర్యఘర్ పోర్టల్‌ను సందర్శించండి.

## డిజిటల్ అరెస్ట్.. ప్లాట్‌లు అమ్మి మరీ..

# రూ.2 కోట్లు చెల్లించిన టెకీ

**న్యూఢిల్లీ :** సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్టుపై ఎంత అవగాహన కల్పిస్తున్నప్పటికీ ప్రజలు సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు సైతం వీటి బారిన పడి రూ.కోట్లు పోగొట్టుకుంటున్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ఓ టెకీ డిజిటల్ అరెస్టు భయంతో 2 ప్లాట్‌లు, ఓ ఫ్లాట్ అమ్మి మరీ సైబర్ నేరస్థులకు రూ.2 కోట్లు చెల్లించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పని చేస్తున్న బబితా దాస్ తన పదేళ్ల కుమారుడితో కలిసి నివసిస్తోంది. జూన్‌లో ఓ వ్యక్తి కొరియర్ అధికారిగా నటిస్తూ..ఆమెకు కాల్ చేశాడు. తన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలతో అనుసంధానమై ఉన్న పార్సిల్‌లో అనుమానాస్పద వస్తువులు వచ్చినట్లు తెలిపాడు. ఆ తర్వాత మరికొందరు వ్యక్తులు తాము ముంబయికి చెందిన పోలీసులమంటూ బబితా దాస్‌కు ఫోన్ చేశారు. తనకు వచ్చిన పార్సిల్‌లో అనుమానాస్పద వస్తువులు ఉండటంతో డిజిటల్ అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో దర్యాప్తు పూర్తయ్యే వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. వారు చెప్పిన ఓ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలని..లేదంటే ఆమె కుమారుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారు. పరిశీలన కోసం ఖాతాల్లో ఉన్న డబ్బు, ఆస్తుల వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. తన కుమారుడి భవిష్యత్తు గురించి భయపడిన టెకీ తన ఆస్తుల వివరాలన్నీ వారికి తెలియజేసింది. అనంతరం వారు సూచించిన విధంగా విజ్ఞాన్



నగర్‌లోని ఫ్లాట్‌ను, మలూర్‌లో తనకున్న రెండు ప్లాట్‌లను అమ్మి మొత్తం డబ్బులను సైబర్ నేరగాళ్లు పంపిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది. ఇంకా డబ్బులు పంపాలని వారు బెదిరింపులకు పాల్పడడంతో బ్యాంకు నుంచి లోన్ తీసుకొని, మరీ చెల్లించింది. తాజాగా ఆమెకు కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు చెల్లించిన మొత్తం డబ్బును తిరిగి పొందడానికి దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించమని చెప్పి కాల్ కట్ చేశారు. తర్వాత వారిని సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోన్‌లు స్విచ్‌ఆఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన టెకీ వైట్‌ఫీల్డ్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. డబ్బు బదిలీ చేసిన బ్యాంకు ఖాతాలను గుర్తించామని.. వాటిని బ్లాక్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# కోల్‌కతా మెస్సి ఈవెంట్ ఘటన.. రాజీనామా చేసిన క్రీడాశాఖ మంత్రి

**కోల్‌కతా :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర క్రీడల మంత్రి అరూప్ బిశ్వాస్ తన పదవికి రాజీనామా చేశారు. స్టేడియంలో గందరగోళం విషయంలో ఆయనపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో.. ఈ ఘటనపై న్యాయబద్ధంగా దర్యాప్తు జరిగేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తన రాజీనామా లేఖను పంపినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న విచారణ కమిటీ సూచనల మేరకు బెంగాల్ ప్రభుత్వం డీజీపీ రాజీవ్ కుమార్, బిధాన్‌నగర్ పోలీస్ కమిషనర్ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఘటనలో లోపాలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిధాన్‌నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనీష్ సర్కార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

# బీబీసీపై ట్రంప్ దావా..

## రూ.90వేల కోట్లు డిమాండ్..

**న్యూయార్క్ :** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చేసిన బీబీసీ చిక్కుల్లో పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ సంస్థపై ట్రంప్ పరువు నష్టం దావా వేశారు. తన ప్రసంగాన్ని సవరించి ప్రజలను తప్పుదారి పట్టించిందని ఆరోపిస్తూ.. 10 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.90 వేల కోట్లు) నష్టపరిహారం డిమాండ్ చేశారు. మియామిలోని ఫెడరల్



కోర్టులో 46 పేజీలతో ఈ దావా వేశారు. శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన తన ప్రసంగాన్ని రెండుచోట్ల సవరించి ఉద్వేగభరితంగా మార్చారని ట్రంప్ ఆరోపించారు. తన పరువుకు నష్టం కలిగించడంతో పాటు ఫ్లోరిడా చట్టాలను ఉల్లంఘించి అన్యాయమైన వ్యాపార విధానాలు పాటిస్తోందని అందులో వాదించారు. ఈ రెండు ఆరోపణలపై ఒక్కొక్కదానికి 5 బిలియన్ డాలర్ల చొప్పున నష్టపరిహారం డిమాండ్ చేశారు. 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా ట్రంప్ సుమారు గంట పాటు ప్రసంగించారు. దీనిని తన పనోరమ డాక్యుమెంటరీలో బీబీసీ తప్పుగా మార్చి ప్రసారం చేసింది. అందులో 'క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతో పాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం' అన్నట్లుగా ఉంది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ట్రంప్ రాజకీయ ఒత్తిడి నేపథ్యంలో.. బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది.



# కుప్పకూలిన విమానం.. ఏడుగురి మృతి

**మెక్సికో :** మెక్సికోలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ చిన్న ప్రైవేటు విమానం కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మెక్సికో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. టోలుకా విమానాశ్రయానికి ఐదు కిలోమీటర్ల దూరంగా ఉన్న శాన్‌మాటియో అటెన్కోలో ఈ ఘటన జరిగింది. అకాపుల్కో నుంచి బయలుదేరిన ఈ విమానంలో ఎనిమిది మంది ప్రయాణికులు ఉండగా.. ఇద్దరు సిబ్బంది ఉన్నారు. అయితే, ఏడు మృతదేహాలను మాత్రమే గుర్తించినట్లు వెల్లడించారు. సాకర్ మైదానంలో అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా.. అక్కడ ఉన్న ఓ పరిశ్రమ పైకప్పును ఢీకొట్టింది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. దీనిపై దర్యాప్తు జరుగుతుందన్నారు. ఇక, శాన్‌మాటియో అటెన్కో మేయర్ అనా మునిజ్ మిలేనియా మాట్లాడుతూ.. పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో చట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు.



# సిడ్నీ ఉగ్రదాడి ఘటన..

## నిందితుడికి హైదరాబాద్‌లో మూలాలు


**న్యూఢిల్లీ :** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. "బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ కాంటాక్ట్స్ ఉన్నాయి. ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడు. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారు" అని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**ముంబై, డిసెంబర్ 16 :** మార్కెట్లో బంగారం ధరలు కాస్తంత తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. హైదరాబాద్‌లో మంగళవారం నాటికి దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1520 మేర తగ్గి.. రూ.1,33,860గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ గోల్డ్‌పై రూ.1,400 పతనమై.. రూ.1,22,700గా ఉంది. ఇక వెండి విషయానికొస్తే.. నిన్న ఆకాశాన్నంటిన వెండి ధరలు.. మంగళవారం కాస్త తగ్గాయి. ప్రస్తుతం.. కిలో వెండి రేటు రూ.2,11,000గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి పసిడి ధర రూ.1,34,730గా ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి రేటు రూ.1,34,010గా ఉంది. సోమవారం భారీ స్థాయిలో గరిష్ఠ స్థాయికి ఎగబాకిన వెండి రేట్లు నేడు కాస్త తగ్గాయి. నిన్నటితో పోల్చగా.. కిలో వెండిపై రూ.3,900 మేర తగ్గింది. ప్రస్తుతం.. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రేటు రూ.2,11,000గా ఉంది. చెన్నై సహా పలు ప్రముఖ నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. భారత్-అమెరికా డీల్‌పై కొనసాగుతున్న సందిగ్ధత, డాలర్‌తో పోలిస్తే తగ్గుతున్న రూపాయి మారకం విలువ, ఫెడ్ వడ్డీ రేటులో కోత వెరసి



పసిడి, వెండి ధరలకు రెక్కలొచ్చేలా చేస్తున్నాయి. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు మార్కెట్లలో ఎప్పటికప్పుడు మారుతుంటాయి.







# కామెరూన్ గ్రీన్ రూ.25.20 కోట్లు

## రికార్డు ధరకు కోల్‌కతా కైవసం



- ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మలకు చెరో రూ.14.20 కోట్లు
- వేలంలో చేజిక్కించుకున్న చెన్నై

**అబుదాబి :** అత్యధిక డబ్బుతో వేలంలో అడుగుపెట్టిన కోల్‌కతా నైట్‌రైడర్స్ ఊహించినట్లే ఆటగాళ్ల కోసం చాలా దూకుడుగా ప్రయత్నించింది. అనుకున్నట్లే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ వేలంలో అత్యధిక ధరకు అమ్ముడుపోయాడు. చెన్నైతో హెూరాహెూరీగా తలపడ్డ కేకేఆర్.. చివరికి గ్రీన్‌ను రూ.25.20 కోట్ల రికార్డు ధరకు చేజిక్కించుకుంది. స్టార్క్ (రూ.24.75))ను అధిగమించి ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. అయితే గ్రీన్ పలికిన మొత్తం పొందలేడు. అతడికి రూ.18 కోట్లే ఇస్తారు. మిగతా మొత్తం ప్లేయర్ల అభివృద్ధి కార్యక్రమానికి ఉపయోగిస్తారు. నిబంధనల ప్రకారం మినీ వేలంలో ఓ విదేశీ ఆటగాడి గరిష్ఠ ఫీజు.. అత్యధిక రిటెన్షన్ స్లాబ్ (రూ.18 కోట్లు), మెగా వేలం అత్యధిక ధర (పంత్ రూ.27 కోట్లు)లలో తక్కువగా ఉన్న మొత్తాన్ని మించకూడదు. శ్రీలంక ఫాస్ట్‌బౌలర్ పతిరనను కూడా కోల్‌కతానే సొంతం చేసుకుంది. అతడి కోసం రూ.18 కోట్లు ఖర్చు చేసింది. కేకేఆర్ వదిలేసిన వెంకటేశ్ అయ్యర్‌ను ఈసారి రూ.7 కోట్లకు ఆర్సీబీ సొంతం చేసుకుంది. మొదట అమ్ముడుపోని ఇంగ్లాండ్ హార్డ్‌హిట్టర్ లివింగ్‌స్టన్‌ను మళ్లీ వేలం వేసినప్పుడు రూ.13 కోట్లకు సన్‌రైజర్స్ అతణ్ని సొంతం చేసుకుంది. ముస్తాఫిజుర్ కోసం కోల్‌కతా రూ.9.20 కోట్లు ఖర్చు చేసింది. స్పిన్నర్ రవి బిష్ణోయ్ (రూ.7.20 కోట్లు, రాజస్థాన్), హెూల్డర్ (రూ.7 కోట్లు, గుజరాత్) కూడా మంచి మొత్తాలకు అమ్ముడయ్యారు.

**కుర్రాళ్ల పంట పండింది.**

దేశీ కుర్రాళ్ల పంట పండింది. అరంగేట్రమే చేయని ఆటగాళ్లపై కోట్ల వర్షం కురిసింది. అనామక క్రికెటర్లు ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మ ఒక్క దెబ్బతో కోటీశ్వరులైపోయారు. చెరో రూ.14.20 కోట్లకు ఐపీఎల్ మినీ వేలంలో చెన్నై ఈ ఇద్దరిని సొంతం చేసుకుంది. ఇంకొందరు దేశవాళీ కుర్రాళ్లూ కోట్లు అందుకున్నారు. ఊహించినట్లే ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ అత్యధిక ధరతో వేలానికి హైలైటయ్యాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. అతడితో పాటు పతిరనను కూడా భారీ మొత్తానికి కోల్‌కతా చేజిక్కించుకుంది. ఐపీఎల్ మినీ వేలంలో అన్‌క్యాప్డ్ భారత కుర్రాళ్ల హవా సాగింది. ఫ్రాంఛైజీలు పోటీపడి వాళ్లను భారీ మొత్తాలకు సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల ఎడమచేతి వాటం స్పిన్ ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్, రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల వికెట్‌కీపర్ బ్యాటర్ కార్తీక్ శర్మలకు పలికిన ధర క్రికెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. హెూరాహెూరీగా సాగిన బిడ్డింగ్‌లో ఈ ఇద్దరినీ చెరో రూ.14.20 కోట్లకు చెన్నై సూపర్ కింగ్స్ చేక్కించుకుంది. ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన అరంగేట్రం చేయని ఆటగాళ్లుగా ఈ ఇద్దరు రికార్డు సృష్టించారు. ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మలు ఇద్దరూ కనీస ధర రూ.30 లక్షలతో వేలానికి వచ్చారు. జమ్ముకశ్మీర్ పేసర్ అకిబ్ నబి దర్ (కనీస ధర రూ.30 లక్షలు)ను రూ.8.40 కోట్ల భారీ మొత్తానికి దిల్లీ క్యాపిటల్స్ చేజిక్కించుకుంది. ఆల్‌రౌండర్ మంగేశ్ యాదవ్ కోసం ఆర్సీబీ రూ.5.20 కోట్లు వెచ్చించింది. బ్యాటర్ తేజస్వి దహియా (రూ.3 కోట్లు, కేకేఆర్), బ్యాటర్ ముకుల్ చౌదరి (రూ.2.60 కోట్లు, లఖ్‌నవూ)లను కూడా అదృష్టం వరించింది. రూ.30 లక్షలకు హైదరాబాద్ బ్యాటర్ అమన్‌రావును రాజస్థాన్, ఆంధ్ర బౌలర్ పృథ్వీరాజ్‌ను గుజరాత్ సొంతం చేసుకున్నాయి. దేశవాళీ క్రికెట్లో మంచి ఫామ్‌ను ప్రదర్శించిన పృథ్వీ షాను దిల్లీ, సర్ఫరాజ్ ఖాన్‌ను చెన్నై దక్కించుకున్నాయి. మొత్తం 77 ఖాళీలు ఉండగా.. 359 మంది ఆటగాళ్లను వేలం వేశారు.

## మలేషియాను చిత్తుగా ఓడించిన భారత్

**దుబాయ్:** అండర్-19 ఆసియా కప్ 2025లో భాగంగా మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ 315 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగుల భారీ స్కోరు చేసింది. లక్ష్యఛేదనలో మలేషియా 93 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో హంజా పంగి (35) టాప్ స్కోరర్. డీయాజ్ పాత్రో (13), ముహద్ అఫినిద్ (12) పరుగులు చేశారు. అజీబ్ వాజ్జి, మహ్మద్ హైరిల్, ముహమ్మద్ అక్రమ్ డకౌట్ అయ్యారు. ముహమ్మద్ ఆలీఫ్ (1), ముహమ్మద్ ఫతుల్ ముయిన్ (6), ఎన్ సత్నకుమారన్ (5) ఇలా వచ్చి




అలా పెవిలియన్‌కు చేరారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ (5/22) మలేషియా పతనాన్ని శాసించాడు. ఉదవ్ మోహన్ 2, కిషన్ కుమార్ సింగ్, ఖిలాన్ పటేల్, కాన్షిక్ చౌహాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లలో ఐదో స్థానంలో వచ్చిన అభిజ్ఞాన్ కుందు (209నాటౌట్ 125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్సులు) డబుల్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. వేదాంత్ త్రివేది (90బీ 106 బంతుల్లో 7 ఫోర్లు), వైభవ్ సూర్యవంశీ (50బీ 26 బంతుల్లో, 5 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (14), కాన్షిక్ చౌహాన్ (14), విహాన్ మల్హోత్రా (7), హర్వంశ్ పంగాలియా (5), ఖిలాన్ పటేల్ (2) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. మలేషియా బౌలర్లలో మహ్మద్ అక్రమ్ 5, ఎన్.సత్నకుమారన్, జాశ్విన్ కృష్ణమూర్తి తలో వికెట్ తీసుకున్నారు.

## నేడు దక్షిణాఫ్రికాతో భారత్‌నాలుగో టీ20

**లఖ్‌నవూ:** టెస్టుల్లో దక్షిణాఫ్రికా చేతిలో వైట్‌వాష్ తర్వాత, వన్డేల్లో పుంజుకుని సిరీస్ సాధించిన టీమ్‌ఇండియా.. ఇప్పుడు టీ20 సిరీస్‌పై గురి పెట్టింది. నాలుగో టీ20 లఖ్‌నవూలో బుధవారం జరగనుంది. బౌలర్లకు అనుకూలించిన ధర్మశాలలో దక్షిణాఫ్రికాను 117 పరుగులకే కుప్పకూల్చిన భారత్.. అలవోకగా గెలిచింది. లఖ్‌నవూలోనూ వికెట్ బౌలర్లకే అనుకూలంగా ఉంటుందని అంచనా. ఇక్కడ భారత బౌలర్లు ఎలాంటి ప్రదర్శన చేస్తారో చూడాలి. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌లపైనే మరోసారి అందరి దృష్టి నిలవనుంది. కెప్టెన్ సూర్య ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడి చేసిన పరుగులు కేవలం 29. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ అతడి కంటే 3 పరుగులు ఎక్కువ చేశాడంతే. సుదీర్ఘ కాలంగా ఇద్దరూ విఫలమవుతుండడం జట్టుకు తలనొప్పిగా మారింది. మూడో టీ20లో గిల్ ఎక్కువసేపు నిలిచాడు కానీ.. మెరుపులు మెరిపించలేకపోయాడు. 28 బంతుల్లో 28 పరుగులే చేశాడు. సూర్య మెరుపులు 2 ఫోర్లకు పరిమితమైంది. ప్రపంచకప్ సమీపిస్తుండగా సారథి, ఉపసారథి ఇలాంటి ఫామ్‌లో ఉండడం ఆందోళనకరం. మరి బుధవారమైనా ఈ ఇద్దరూ సత్తా చాటుతారేమో చూడాలి. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ ఫామ్‌లో ఉన్నారు. బుమ్రా ఈ మ్యాచ్‌లోనూ ఆడడం అనుమానమే. గత మ్యాచ్ కూర్పునే నాలుగో టీ20లోనూ భారత్ కొనసాగించే అవకాశముంది. పేస్ దాడిని అర్షదీప్, హర్షిత్, హార్దిక్ నడిపించనుండగా.. వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్ స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. మరోవైపు సిరీస్ చేజారకూడదంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గట్టిగానే పోరాడొచ్చు.




## ఐపీఓకు సిద్ధమవుతున్న జెప్టో..

### వచ్చేవారం సెబీకి పత్రాలు

ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో తొలి పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. 10 నిమిషాల్లో గ్రాసరీని డెలివరీ చేసే ఈ సంస్థ 500 మిలియన్ డాలర్లు (సుమారు రూ.4వేల కోట్లు) మార్కెట్ నుంచి సమీకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. వచ్చేవారం కాన్ఫిడెన్షియల్ రూట్‌లో సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించాలని చూస్తోంది. ఇందుకోసం యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, హెచ్‌ఎస్‌బీసీ హెూల్డింగ్స్ పీఎల్‌సీ, గోల్డ్‌మన్ శాక్స్ గ్రూప్ ఐఎన్‌సీతో చర్చలు జరుపుతోంది. జెప్టో ఐపీఓలో తాజా షేర్ల జారీతో పాటు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా వాటాదారులు తమ వాటాలను తగ్గించుకోనున్నారు. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను సేవల విస్తరణకు కంపెనీ వినియోగించనుంది. ఐపీఓ సైజ్, టైమింగ్ విషయంలో ఇంకా చర్చలు జరుగుతున్నాయని, మార్పులు ఉండొచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై జెప్టో గానీ, బ్యాంకర్స్ గానీ స్పందించలేదని బ్లూమ్‌బెర్గ్ తన కథనంలో పేర్కొంది. భారత్‌లో క్విక్ కామర్స్ రంగంలో గట్టి పోటీ నెలకొంది. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జొమాటోకు చెందిన బ్లింకిట్, టాటా గ్రూప్‌నకు చెందిన బిగ్‌బాస్కెట్ మధ్య గట్టి పోటీ నెలకొంది. దీంతో పాటు ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ నౌ పేరిట ఎంట్రీ ఇస్తోంది. మరోవైపు క్విక్‌కామర్స్ రంగం వేగంగా విస్తరిస్తుండడంతో అంతర్జాతీయ ఇన్వెస్టర్లు వీటిలో పెట్టుబడులకు పోటీ పడుతున్నారు. సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కార్పొరేషన్, టెమాసెక్ హెూల్డింగ్స్ వంటివి కోట్లాది రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నాయి.



## భారీ నష్టాల్లో సూచీలు..

### మళ్లీ 26వేల దిగువకు నిఫ్టీ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు, రూపాయి విలువ పతనం వంటివి దీనికి కారణమయ్యాయి. ముఖ్యంగా మెటల్, రియల్టీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 26 వేల దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 85,025.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,213.36) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,620.61 వద్ద కనిష్ఠ స్థాయికి చేరుకున్న సూచీ.. చివరికి 533.50 పాయింట్ల నష్టంతో 84,679.86 వద్ద ముగిసింది. నిఫ్టీ 167.20 పాయింట్ల నష్టంతో 25,860.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.04గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, ఎటెర్నెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 59.53 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4,280.13 వద్ద కొనసాగుతోంది.



## ఏటీఎం, యూపీఐ ద్వారా పీఎఫ్ విత్ డ్రా

### కేంద్ర మంత్రి కొత్త డెడ్‌లైన్

ఉద్యోగ భవిష్య నిధి చందాదారులు పీఎఫ్ నిధుల ఉపసంహరణ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం మరింత సులభతరం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులోభాగంగా ఏటీఎం, యూపీఐ విత్‌డ్రా చేసుకునే సదుపాయం తీసుకొస్తామని ఇదివరకే ప్రకటించింది. తాజాగా ఈ అంశంపై కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడారు. 2026 మార్చిలోపు ఈ సదుపాయం అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ఈ మేరకు ఓ ఆంగ్ల వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. "పీఎఫ్ సొమ్ము మీది. ఈ మొత్తాన్ని ఉపసంహరించుకొనే ప్రక్రియను సులభతరం చేయాలని చూస్తున్నాం. ఏ కారణం చూపకుండా 75 శాతం వరకు పీఎఫ్‌ను ఉపసంహరించుకోవచ్చు. ఏటీఎం ద్వారా పీఎఫ్ విత్‌డ్రాకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. యూపీఐ విత్‌డ్రా సదుపాయం తీసుకొస్తున్నాం. 2026 మార్చి లోగానే ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది" అని మన్‌సుఖ్ మాండవీయ వెల్లడించారు. ఇప్పటివరకు ఈపీఎఫ్ ఖాతాలో ఉన్న తమ సొంత నిధులను ఉపసంహరించుకోవడానికి చందాదారులు అనేక పత్రాలు సమర్పించాల్సి వస్తోందని మంత్రి అన్నారు. దీన్ని సులభతరం చేయడమే తమ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఇప్పటికే ఆధార్, యూఏఎన్ అనుసంధానం అయ్యాయని గుర్తుచేశారు. ఆపై పీఎఫ్ ఖాతాను బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా డెబిట్ కార్డుతో ఏటీఎంలో విత్‌డ్రా చేసుకునే సదుపాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇప్పటికే ఈపీఎఫ్ఓ విత్‌డ్రాకు సంబంధించిన నిబంధనలను ఈ ఏడాది అక్టోబర్‌లో సవరించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. పాక్షిక ఉపసంహరణల కోసం గతంలో 13 రకాల సంక్లిష్ట నిబంధనలు ఉండేవి. వాటిని విలీనం చేసి 3 విభాగాలుగా వర్గీకరించారు. ఈ మూడు కేటగిరీల కింద చందాదారులు అర్హత కలిగిన (కనీస నిల్వ 25% మినహా) తమ నిల్వల నుంచి మొత్తం (ఉద్యోగి, యజమాని వాటాతో కలిపి) ఉపసంహరించుకోవచ్చు. 55 ఏళ్లు దాటిన తర్వాత రిటైర్మెంట్ లేదా, 12 నెలల పాటు ఉద్యోగం లేకపోవడం వంటి పరిస్థితుల్లోను ఆ మొత్తాన్నీ ఉపసంహరించుకోవచ్చు.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

# ఓజి విజయంతో పవన్ ఖుషీ

## డైరెక్టర్ సుజిత్‌కు కారు బహుకరణ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా రోజుల తర్వాత బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత పవన్‌కి ఓజీ రూపంలో బ్లాక్ బస్టర్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం.. నటుడు పవన్ కళ్యాణ్ చిత్ర దర్శకుడు సుజిత్ కు అద్భుతమైన బహుమతిని అందించారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి సంతోషించిన పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు ని బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల కంపెనీ లాండ్ రోవర్‌కి చెందిన రేంజ్ రోవర్ లగ్జరీ కారుని సుజిత్‌కి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా ఈ విషయాన్ని సుజిత్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. నేను అందుకున్న బహుమతుల్లో ఇది అత్యుత్తమమైనది. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా, కృతజ్ఞతతో నిండిపోయాను. నా అత్యంత ప్రియమైన ఓజీ, కళ్యాణ్ గారి నుండి లభించిన ఈ ప్రేమ, ప్రోత్సాహం నాకు అన్నిటికంటే ముఖ్యం. చిన్ననాటి నుంచి ఆయన అభిమానిగా మొదలై ఈ ప్రత్యేక క్షణం వరకు? ఇది నిజంగా అద్భుతం. జీవితంలో ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను'. అంటూ సుజిత్ రాసుకోచ్చాడు.



# నా పెళ్లిపై అసత్య ప్రచారలెందుకు?

## నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు

తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ దిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.



# ఇలాంటి వారితో జాగ్రత్తగా ఉండండి : రకుల్‌ప్రీత్ సింగ్

తన శరీర మార్పులకు కారణం పాస్టిక్ సర్జరీ అని పేర్కొంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై నటి రకుల్‌ప్రీత్ సింగ్ స్పందించారు. అతడి వ్యాఖ్యలను ఖండించారు. వైద్యులమని చెప్పుకొనే ఇలాంటివారితో జాగ్రత్తగా ఉండాలంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. "వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. ఇది భయానకం. నేను సంప్రదాయ వైద్యంతో పాటు ఆధునిక చికిత్సలనూ నమ్ముతా. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సర్జరీలు చేయించుకున్నా నేను తప్పు పట్టను. కానీ, కష్టపడి వ్యాయామం చేసినా బరువు తగ్గొచ్చనే విషయాన్నీ దృష్టిలో పెట్టుకోవాలి" అని పేర్కొన్నారు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు రకుల్ ముఖం పూర్తిగా మారిపోయిందని, అందుకు కారణం ప్లాస్టిక్ సర్జరీ అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరు వీడియో పోస్టు చేశారు. ఆమె ఎన్ని వ్యాయామాలు చేసినా ఫలితం లేకపోవడంతో చివరకు సర్జరీ చేయించుకున్నారని అందులో పేర్కొన్నారు. నోరా ఫతేహి, జాక్వెలిన్ ఊర్వశీ రౌతేలా, అనన్యాపాండే తదితర హీరోయిన్లు సర్జరీలు చేయించుకున్నట్లు పేర్కొన్న వీడియోలు ఆ ఖాతాలో ఉండడం గమనార్హం.

# అమెజాన్‌లోకి రష్మిక థామా మూవీ



మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హార్రర్ మూవీస్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా కాంబోలో దీపావళి సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ చిత్రం థామా . మ్యాడ్‌డాక్ హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో కూడా డబ్బింగ్ అయిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత థామా పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఇటీవలే రెంటల్ బేసిస్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఇక ఉచితంగా చూసేయొచ్చు. థామా అమెజాన్ సబ్ స్క్రైబర్లకు ఉచితంగా అందుబాటులో ఉంది. హిందీ, తెలుగు ఆడియోతోపాటు ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తో వీక్షించవచ్చు. ఆదిత్య సర్పోట్‌దర్ డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సచిన్-జిగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ కామియో రోల్స్‌లో నటించారు.

# శివ రాజ్‌కుమార్, ఉపేంద్రల మల్టీస్టారర్ చిత్రం 45


కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం '45'. ఈ సినిమా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు రాజ్ బి. శెట్టి కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. సినిమా విభిన్నమైన కథాంశంతో, ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూపొందినట్టు స్పష్టమవుతోంది. ఉపేంద్ర తన గత చిత్రాల మాదిరిగానే ఇందులోనూ ఒక డిఫరెంట్, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రం డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుండగా తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు.






# రౌడీ జనార్దన్‌గా వస్తోన్న విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్దన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.



# బార్డర్-2 టీజర్ విడుదల




1997 నాటి ఐకానిక్ వార్ డ్రామా 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'బోర్డర్ 2'. ఈ సీక్వెల్‌లో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్‌జిత్ దోసాంజ్, అహన్ శెట్టి కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఈ సినిమాకు అనురాగ్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ టీజర్‌లో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ తన పాత మేజర్ కుల్‌దీప్ సింగ్ పాత్రలో తిరిగి కనిపించి అభిమానులను ఆకట్టుకున్నారు. మీరు ఆకాశం నుంచో, భూమి నుంచో, సముద్రం నుంచో ఎక్కడి నుంచి చొరబడాలని ప్రయత్నించినా, మీకు ముందు ఒక హిందుస్తానీ సైనికుడు నిలబడి కనిపిస్తాడు. కళ్లలోకి కళ్లు పెట్టి, ధైర్యంగా నిలబడి, దమ్ముంటే రండి, ఇదిగో హిందుస్థాన్ ఇక్కడే ఉంది అంటాడు. అంటూ టీజర్‌లో సన్నీ డియోల్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది. టీజర్ చివర్లో, సన్నీ డియోల్ తన సైనికులను ఉద్దేశించి మీ నినాదం ఎక్కడిదాకా వినిపించాలి? అని అడగగా, వారు గట్టిగా లాహోర్ దాకా!' అని జవాబివ్వడం హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం కూడా 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కించినట్లు మేకర్స్ తెలిపారు.

# శిల్పాశెట్టి బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరులో మరో వివాదంలో చిక్కుకుంది. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. సెయింట్ మార్క్స్ రోడ్‌లో ఉన్న 'బాస్టియన్' రెస్టారెంట్ డిసెంబర్ 11న రాత్రి 1.30 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇది పోలీసులు ఇచ్చిన సమయానికంటే ఎక్కువ సేపు నిర్వహించినట్లు సమాచారం. దీంతో కర్ణాటక పోలీస్ చట్టంలోని సెక్షన్ 103 కింద సుమోటో ఫిర్యాదుల ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు మేనేజర్‌లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు అయ్యాయి. 'బాస్టియన్'తో పాటు, రెసిడెన్సీ రోడ్‌లో ఉన్న 'సౌర్ బెర్రీ పబ్' పై కూడా కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా పబ్ సిబ్బందితో సహా ఎనిమిది మంది వాంగ్మూలాలను పోలీసులు రికార్డు చేశారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com